بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 11.10.2019 (Telugu)**

## మానవుడు అల్లాహ్‌ను కలిసేందుకు సంకల్పించినప్పుడు, అతని ప్రీతిని దృష్టియందుంచున్న కొన్నచో, మర్యాద, గౌరవము, వినయము, నిరాడంబరత, అతి శ్రద్ధతో అల్లాహ్ తఆలా ఆస్థానములో నిలిచి అతని ప్రీతిని కోరినప్పుడు అది నమాజ్ అనబడును

## మానవునికి అల్లాహ్‌కు సంబంధము పెరిగినప్పడే అది నిజమైన దుఆ అనబడును

### మస్‌జిద్ మహ్దీ, స్ట్రాస్ బర్గ్, ఫ్రాన్స్ శుభ ప్రరంభోత్సవము

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 11.10.2019 తేదీన - మస్‌జిద్ మహ్దీ, స్ట్రాస్ బర్గ్, ఫ్రాన్స్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అత్తౌబహ్ అధ్యాయములోని 18వ సూక్తిని పఠించిరి.

اِنَّمَا یَعۡمُرُ مَسٰجِدَ اللّٰہِ مَنۡ اٰمَنَ بِاللّٰہِ وَالۡیَوۡمِ الۡاٰخِرِ وَاَقَامَ الصَّلٰوۃَ وَاٰتَی الزَّکٰوۃَ وَلَمۡ یَخۡشَ اِلَّا اللّٰہَ فَعَسٰۤی اُولٰٓئِکَ اَنۡ یَّکُوۡنُوۡا مِنَ الۡمُہۡتَدِیۡنَ

అనంతరం ఇట్లన్నారు. ఒక సుదీర్ఘ కాలము తర్వాత అహ్మదియ్య జమాఅత్ ఫ్రాన్స్‌కు ఒక మస్‌జిద్ నిర్మించే అనుగ్రహము లభించెను. ఇప్పడు ఇక్కడున్న అహ్మదీయులు గతము కంటే ఎక్కువ జమాఅత్ వ్యవస్థతో సంప్రదింపులు కొనసాగించవచ్చును. వారిని అల్లాహ్ తఆలా కూడ అనుగ్రహించుగాక! నేను పఠించిన సూక్తి అనువాదమిట్లు గలదు. అల్లాహ్‌ను, పరలోక దినమును విశ్వసించి, ప్రార్థనలు (నమాజ్) సలుపుచు, దానములు (జకాత్) చేయుచు, అల్లాహ్‌కు తప్ప ఎవనితో భయపడని వాడే అల్లాహ్ మస్‌జిదులలో చేరుటకు అర్హుడు. వీరు తొందరలో మార్గదర్శనము పొందిన వారిలో పరగణింపబడుదురు.

అల్లాహ్‌ను విశ్వసించువారని మస్‌జిదులు నిర్మించువారి, జానావాసాలుగా మార్చువారికి ప్రత్యేకత అని అల్లాహ్ తఆలా నుడివెను. అనగా సర్వశక్తిమంతుడు, యజమాని అల్లాహ్ ఉనికి అని సంపూర్ణ నమ్మకము కలిగి వుందురు. కావున విశ్వాసము పొందుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుట, అతణ్ణి ఆరాధించుట ఎంతో అవసరము. తన ఆస్థానములో మోకరిల్లువారి విశ్వాసము, నమ్మకమును అల్లాహ్ తఆలా పెంచును. ఇలాగే అంతిమ దినము పట్ల నమ్మకము కలిగి వుండుట కూడ మస్‌జిదులలో వచ్చువారి ప్రత్యేకత అని అల్లాహ్ తఆలా తెలిపెను. ఎందుకనగా అంతిమ దినమున నమ్మకము దైవారాధన వైపు ఆకర్షించును. అప్పడు అల్లాహ్ తఆలా కొరకు, అతని ప్రీతి కొరకు మాత్రమే ప్రార్థన చేయబడును. ఈ అంశము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. అంతిమ దినమును

విశ్వసించు లాభమేమనగా దీని ద్వారా దైవ జ్ఞానము లభించును. నిజమైన జ్ఞానము స్వచ్ఛమైన భీతి, దైవభక్తి లేనిదే ఇది లభించదు. వారిట్లనిరి. ప్రళయ దినము గురించి సందేహాలు ఏర్పడుట వలన విశ్వాసము ప్రమాదములో పడును. శుభము మంచిగా జరిగే అవకాశము సన్నగిల్లును. ప్రళయ దినము గురించి ఎన్నడు మనసులో అనుమానము రాకుండా, అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు మంచి శుభము కొరకు దుఆ చేయువారే నిజమైన ఆరాధకులు, ముస్లిములనబడుదురు. ఇంకా జకాత్ వైపు శ్రద్ధ వుండవలెను, ధన త్యాగము వైపు శ్రద్ధ వుండవలెను. దైవ ధర్మమును ప్రచారము చేయుటకు త్యాగములు సమర్పించుట, అల్లాహ్ తఆలా దాసుల హక్కులు చెల్లించుట అను ప్రత్యేకతలు మస్‌జిదులను జనావాసాలుగా మార్చు వారి ప్రత్యేకతలు. ఇవన్ని అల్లాహ్ తఆలా పట్ల భయము మనలో ఏర్పడుటకే. అతని ప్రీతిని పొందుటకు మనము శక్తిమేర ప్రయత్నించవలెను. ఇవన్ని చేయువారు మాత్రమే అల్లాహ్ తఆలా దృష్టిలో మార్గదర్శనము పొందినవారగుదురు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అన్నిటికంటే మొదట ప్రతి అహ్మది తమ నమాజుల గురించి ఆత్మ పరిశీలన చేసుకోవలెను. క్రమం తప్పకుండా ఐదు పూటలు నమాజ్ చదువు వైపు శ్రద్ధ గలదా! అంతేకాక సామూహిక నమాజ్ సలుపుటకు ఆసక్తి గలదా! మన మస్‌జిద్ నిర్మితమగుట మాత్రమే సరిపోదు. స్వర్గములో గృహము నిర్మించుకొనుటకు మస్‌జిద్ నిర్మించుకోవడం మాత్రమే సరిపోదు. ఇందుకు విశ్వాసముతో పాటు సత్కర్మలు కూడ అవసరమే. అల్లాహ్ ఆదేశములను పాటించు అవసరము కూడ యుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌లో వుండు హక్కును కూడ చెల్లించవలసిన అవసరమున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. నిష్ఠాపరత ప్రాముఖ్యత వలన అల్లాహ్ తఆలా ఆరంభములోనే నిష్ఠాపరతను మనకు బోధించెను. నిష్ఠాపరత గురించి ఆదేశములున్న గ్రంథము మనకు ప్రసాదించెను. తమలో నిష్ఠాపరత వున్నదా లేదా అనే అంశానికి ప్రపంచములోని అన్ని విషయముల కంటే ఎక్కువ ప్రధాన్యత మన జమాఅత్ ఇవ్వవలెను.

తమలో నిష్ఠాపరత వున్నదా లేదా అని మానవుడు ఎలా తెలుసుకోవలెనో అనే అంశమును వివరించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. గర్వము, అహంకారముతో కాక వినయము, విధేయతతో నడిచేవారే నిష్ఠాపరులని దైవ గ్రథముతో తెలియును. చిన్నవారు పెద్దలతో మాట్లాడినట్లు వారు మాట్లాడుతారు. అల్లాహ్ తఆలా ఎవరికి గుత్తేదారుడు కాడు. అతడు స్వచ్ఛమైన నిష్ఠాపరతను ఆశించును. నిష్ఠాపరతను పాటించినవారే గొప్ప స్థాయికి చేరుకొందురు. మన యజమాని, నాయకులు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యము, విశ్వసనీయతను చూడండి. వారు ప్రతి దుష్ట ఆలోచనను ఎదురించిరి. వివిధ రకాల ఆపదలు, విభిన్న కష్టములను భరించిరి. ఈ విశ్వసనీయత, సత్యము వల్లనే అల్లాహ్ తఆలా వారి గురించి ఇట్లనెను.

إِنَّ اللَّهَ وَمَلَائِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ ۚ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا

అనగా అల్లాహ్ తఆలా, అతని దేవదూతలందరు ఈ ప్రవక్తపై సలాం, దురూద్ పంపుతారు. కనుక ఓ

విశ్వాసులారా! మీరు కూడ ఈ సందేశహరునిపై సలాం దురూద్ పంపుచుండుము. దుఆ ఆమోదము పొందాలంటే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్, సలాం పంపవలెనని మనకు ఆదేశము లభించెను. దురూద్ పంపనిదే మన దుఆలు ఆకాశమునకు చేరవు. వాస్తవానికి ఆరాధన ప్రమాణములను మెరుగుపరచుటకు, అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకు దురూద్ పంపుట చాలా అవసరము. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును దృష్టియందుంచుకొని దురూద్ పంపిస్తున్న వ్యక్తి వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును పాటించుటకు కూడ తప్పక ప్రయత్నించును. ఇటువంటి స్థితి ఏర్పడినప్పడు, అల్లాహ్ తఆలాకు ప్రియుడైన ఈ ప్రవక్త, ప్రియమైన దాసునితో మనకు అభిమానము ఏర్పడినప్పడు మన దుఆలు కూడ ఆమోదించబడును. అప్పడే మనము అల్లాహ్ తఆలా సామీప్యమును పొందగలము.

మస్‌జిద్ నిర్మాణ వివరములు తెలుపుచూ హుజూరె అన్వర్ ఇట్లనిరి. దీని విస్తీర్ణం మొత్తం 2640 చదరపు గజములు. ఇందులో 15 గదులు గల ఒక మూడంతస్తుల భవనముండెను. ఒక పెద్ద హాలు యుండెను.  ఒక మిలియన్ యూరో ఖర్చు అగునని ఆర్కిటెక్టు లక్ష్యము విధించెను. దీనిని మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య ఫ్రాన్స్ పూర్తిగా చెల్లించుటకు వాగ్దానము చేసెను. బాధ్యతను తీసుకొనిరి. కాని ఐదు లక్షల ముప్పది వేల యూరోలలోనే ఇది పూర్తి అయినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిన పదముల స్ఫూర్తిని మనము అర్థము చేసుకొంటూ విశ్వాసములో పెరుగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ప్రార్థనల హక్కులు చెల్లించుటకు అల్లాహ్ తఆలా కరుణించుగాక! అల్లాహ్ తఆలాతో సజీవమైన సంబంధము కలిగించుకొనుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! మనం ఈ మస్‌జిదును కూడ ఎల్లప్పడు జనావాసాలుగా మార్చువారమగుదుము గాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పడీ మస్‌జిద్ నిర్మించబడినందున లజ్న, అన్సార్ కలిసి మరో మస్‌జిద్ నర్మించవలెను. రాబోవు మూడు సంవత్సరముల లోపు మరో మస్‌జిద్ నిర్మించుటకు వారు బాధ్యత తీసుకోవలెను. ఈ మస్‌జిద్‌లో 250 మంది నమాజ్ చేయగలరు. 50 వాహనములు పార్కింగ్ చేయవచ్చును. ఒక జమాఅత్ కార్యాలయము కూడ గలదు. లజ్న కార్యాలయము కూడ యున్నది. స్త్రీ, పురుషులకు ఒక గ్రంథాయలము కూడ యున్నది. ఒక పెద్ద కోర్డ్ పార్కింగ్ హాల్ కూడ గలదు. అత్యవసర పరిస్థితి నేర్పడినపుడు అందులో కూడ 125 మంది పట్టే అవకాశమున్నది. ఇక్కడ ఇంతకు ముందున్న భవనములో 15 గదులుండెను. అది కూడ మరమ్మతు చేయబడెను. కావున ఇప్పడు దానిని కూడ వినియోగించవచ్చును. స్ట్రాస్ బర్గ్ నగరము నుండి ఈ మస్‌జిద్ 15 కీలో మీటర్ల దూరమున్నది. మస్‌జిద్, హాల్ కలుపుకొని మొత్తం 303 చదరపు మీటర్ల నిర్మాణము చేయబడెను. మురబ్బి గృహము కూడ గలదు. నాలుగు గదుల విశ్రాంతి భవనము కూడ గలదు. సిమెంటుతో మినార్ నిర్మించు అనుమతి లభించలేదు. కాని మస్‌జిద్‌నకు కుడి వైపున ఎనిమిది మీటర్ల ఎత్తు గల ఒక డూమ్ పెట్టుటకు అనుమతి లభించినది. అది చాలా అందంగా కనిపించుచున్నది. మస్‌జిద్ లోపల మిహ్రాబ్ కూడ యున్నది. అల్లాహ్ తఆలా అన్ని విధాలా శుభదాయకము చేయుగాక!  మస్‌జిద్ నిర్మాణమునకు

త్యాగములు చేసిన ఈ ఖుద్దామ్ కుటుంబీకులు, ధనములో అల్లాహ్ తఆలా శుభము కలిగించుగాక! మస్జిద్ కొరకు ధన త్యాగము చేయటమే కాక మస్జిద్‌ను జనావాసాలుగా మార్చు స్ఫూర్తిని అర్థము చేసుకొనుటకు కూడ అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఖుద్దామ్‌ల ప్రార్థన ప్రమాణములు కూడ పెరుగుగాక! జమాఅత్ సభ్యుల పార్థన ప్రమాణములు కూడ పెరుగుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |